# 202

**II**

Total No. of Questions – 16
Total No. of Printed Pages - 4

Regd. No. | | | | | | | | | | |

## Part - II
## TELUGU, Paper – II
### (Second Language)

**Time : 3 Hours]** **[Max. Marks : 100**

సూచన : (1) ప్రశ్న పత్రము ప్రకారము వరుస క్రమంలో సమాధానాలు వ్రాయాలి.

(2) ఒక మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో వ్రాయాలి.

I. ఈ క్రింది పద్యాలలో ఒక పద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను వ్రాయండి. 1 × 8 = 8

(1) ప్రారంభించిన వేద పాఠమునకున్ బ్రత్యూహ మౌనంచు నో
యేరా తమ్ముడ ! నన్ను జూడఁ జనుదే వెన్నాళ్ళనో యుండి చ
క్షూ రాజీవ యుగంబు వాచె నినుఁ గన్గో కున్కి మీ బావయున్
నీ రాకల్ మదిఁ గోరు చంద్రు పొడుపున్ నీ రాకరంబుం బలెన్

(2) తడువేలోరి పులింద రాజ ! చను మధ్యాహ్నంబుడాయంగ న
య్యెడు నీవేళ శివార్చనంబునకు మాకీకాంతమై యుండఁ గాఁ
బడు నీవుం గడు డస్సినాఁడ వటవీ పంక్తి ప్రచారంబులన్
విడు కోపం బిదె శాంతి గైకొనుము వాగ్వివాదమిం తేటికిన్

II. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

(1) అర్జునుడు కిరాతునితో పలికిన పలుకులు ఏవి ?

(2) స్వతంత్ర జీవనంలో భారత జాతి కర్తవ్య మెట్టిది ?

III. ఈ క్రింది వానిలో ఒక ప్రశ్నకు 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

(1) యజమాని తనను నిర్లక్ష్యం చేస్తున్న వైనాన్ని, పూర్వ వైభవాన్ని ఎద్దు ఏ విధంగా వివరించింది.

(2) నాలుగు తెలుగు జాతీయాలను ఉదాహరణలతో వివరించండి.

IV. ఈ క్రింది వానిలో రెండు ప్రశ్నలకు 20 పంక్తులలో సమాధానం రాయండి. **2 × 4 = 8**

(1) 'కనువిప్పు' నాటక సారాంశము ఏమిటి ?

(2) కొమరయ్య పాత్ర స్వభావాన్ని వివరించండి.

(3) 'పైపంట' నాటికలో రైతు ఆర్థిక పరిస్థితులను వివరించండి.

(4) పాత ఆఫీసరు పాత్రను విశ్లేషించండి.

V. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. **2 × 3 = 6**

(1) చేటు మూడును జాతికి శిష్టులారా

(2) నీకు నీయరాదు నిక్కనంబు

(3) రాత్రికి వచ్చిన చుట్టంలా తిష్ట వేస్తుంది తీరిగ్గా

(4) కుల ధ్వంసంబు నీ కర్జమే ?

VI. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. **2 × 3 = 6**

(1) చిలుకా గోరింకలోలె హాయిగా ఉండొచ్చు.

(2) పండించే వరకే పంట మనది.

(3) ఊరుకోక పోతే ఉరెట్టుకోమను.

(4) ఇదేదో మంత్ర లోకంలా వుంది.

VII. ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్తంగా సమాధానాలు రాయండి. **2 × 2 = 4**

(1) తపసి ఎటువంటి లక్షణాలు కలవాడు ?

(2) బాల జీతగాని వేషధారణ తెలపండి.

(3) కృష్ణుడు అమరావతికి ఎందుకు వెళ్ళాడు ?

(4) కవి స్వాతంత్ర్యాన్ని మామిడి చెట్టుతో ఎలా పోల్చాడు ?

VIII. ఈ క్రింది వానిలో రెండింటికి సంక్షిప్తంగా సమాధానాలు రాయండి. **2 × 2 = 4**

(1) చార్మినార్ నిర్మాణం – ప్రాముఖ్యాన్ని తెలపండి.

(2) లేపాక్షి శిల్ప సౌందర్యాన్ని తెలపండి.

(3) చార్లీ చాప్లిన్ తల్లిని పరిచయం చేయండి.

(4) విదేశాలలో స్థిరపడిన తెలుగువాళ్ళు తమ సంస్కృతిని ఎలా కాపాడు కుంటున్నారు ?

IX. ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక వాక్యంలో సమాధానం వ్రాయండి. $6 \times 1 = 6$

(1) శ్రీనాథుని బిరుదమేది ?

(2) బాపూజీ పట్ల ప్రజలకు ఏమి ఉండాలి ?

(3) అమరావతిలో ఉన్న కృష్ణుని తల్లి ఎవరు ?

(4) గొలుసులో బలమైనది ఏమిటి ?

(5) 'ఫ్రీవర్స్ ఫ్రంట్' ను స్థాపించినదెవరు ?

(6) బాలజీతగాడు ధరించిన కాలిజోడు ఎలాంటిది ?

X. ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక వాక్యంలో సమాధానం వ్రాయండి. $6 \times 1 = 6$

(1) 'తెనాలి కథాత్రయం' లోని రచయితలెవరు ?

(2) చార్లీ చాప్లిన్ స్వీయ చరిత్ర పేరేమిటి ?

(3) ఆముదపు చెట్టును ఉద్దేశించిన తెలుగు సామెత ఏమిటి ?

(4) 'ఉడుం' ఏ జాతికి చెందిన జంతువు ?

(5) 'ఒడి బియ్యం' ఆచారం దేనికి ప్రతీక ?

(6) 'స్నేహలత లేఖ' ఎవరి రచన ?

XI. ఈ క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. $1 \times 6 = 6$

(1) ఉత్పలమాల

(2) మత్తేభం

(3) ఆటవెలది

XII. ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక వాక్యంలో సమాధానాలు రాయండి. $6 \times 1 = 6$

(1) చంపకమాల పద్యంలో ఎన్నో అక్షరానికి యతి స్థానం ఉంటుంది ?

(2) ప్రాస అంటే ఏమిటి ?

(3) గురువును ఏ గుర్తుతో గుర్తిస్తారు ?

(4) సీస పద్యమునకు అనుబంధంగా ఏయే పద్యాలు ఉండాలి ?

(5) వేమనకు ఇష్టమైన పద్యం ఏది ?

(6) పద్యపాదములోని మొదటి అక్షరాన్ని ఏమంటారు ?

XIII. ఈ క్రింది వానిలో ఒక దానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో షమన్వయించండి. $1 \times 6 = 6$

(1) అంత్యానుప్రాస

(2) రూపక అలంకారము

(3) స్వభావోక్తి అలంకారము

XIV. ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక వాక్యంలో సమాధానం వ్రాయండి. **6 × 1 = 6**

(1) అర్థాలంకారము అంటే ఏమిటి ?

(2) కమలాక్షు నర్చించు కరములు కరములు ... ఈ పద్య పాదములోని అలంకాలము ఏది ?

(3) ఉపమేయము అంటే ఏమిటి ?

(4) వలె, పోలె, అట్లు - ఈ పదాలను ఏమని పిలుస్తారు ?

(5) వృత్త్యనుప్రాస - శబ్దాలంకారమా ? అర్థాలంకారమా ?

(6) 'మా పొలంలో బంగారం పండింది' - అను వాక్యంలో ఏ అలంకారము ఉన్నది ?

XV. ఈ క్రింద పేర్కొన్న పదాలను ఆధారంగా చేసుకొని విద్యార్థి వైద్యునితో సంభాషణను వ్రాయండి. **6 × 1 = 6**

(కబడ్డీ ఆట - దెబ్బ తగలడం - నొప్పి - ఫస్ట్ ఎయిడ్ - మందులు - కాపడం పెట్టడం - పథ్యం)

XVI. (అ) ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో సమాధానం వ్రాయండి. **5 × 1 = 5**

(1) సర్వనామం అంటే ఏమిటి ?

(2) అతడు హరిశ్చంద్రుడు దీనిలో అతడు ఏ భాషా భాగం ?

(3) లింగ, విభక్తి, వచనం లేని పదాలను ఏమంటారు ?

(4) విశేషణానికి ఒక ఉదాహరణ రాయండి ?

(5) క్రియ అంటే ఏమిటి ?

(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో సమాధానములు వ్రాయండి. **5 × 1 = 5**

(1) వాక్య దోషాలు ఎన్ని రకాలు ?

(2) 'వత్తాను' అనే మాట సరైన రూపం ఏమిటి ?

(3) పగిలిన - పలిగిన గా పలకడంలోని ఉచ్చారణ దోషం ఏమిటి ?

(4) 'శ్రీకృష్ణ దేవరాయలు ఆధునిక కవి' - వాక్యంలో దోషాన్ని ఏమంటారు ?

(5) 'భారతం' ను 'బారతం' గా పలకడంలోని ఉచ్చారణ దోషాన్ని గుర్తించండి.

---